భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ హైదరాబాద్
भारतीय प्रौद्योगिकी संस्थान हैदराबाद
Indian Institute of Technology Hyderabad

# Media Release

## India Post Unveils Tech-Enabled N-Gen Post Office at IIT Hyderabad on National Youth Day

**Highlights**

- **India Post's Telangana Circle launches a fully revamped N-Gen Sub Post Office at IIT Hyderabad**, transforming it into a student-centric, tech-enabled service hub.
- **DIGIPIN-powered digital addressing and smart services** position the campus post office as a model for future-ready postal innovation.
- **Youth-focused amenities**, including digital payments, Wi-Fi, smart counters and creative interiors designed by IIT students, redefine the campus postal experience.

---

**Hyderabad, January 12, 2026:** The **Telangana Postal Circle** on Monday unveiled the **Next Generation (N-Gen) Sub Post Office** at **IIT Hyderabad**, marking a major step in modernising postal services for India's young, digitally native population. On National Youth Day, the relaunch transforms the existing IIT Hyderabad Sub Post Office—originally inaugurated in July 2021—into a **technology-driven, youth-oriented service centre**, aligned with India Post's vision of making post offices relevant in a rapidly digitising society.

Designed as a smart campus hub, the N-Gen Post Office integrates **digital workflows, modern interiors and student-friendly amenities**, while continuing to offer comprehensive mail, banking, insurance and retail services from **9 AM to 5 PM on all working days**. The initiative builds on successful collaborations between India Post and IIT Hyderabad, most notably **DIGIPIN**, the **open-source geospatial digital addressing system** developed jointly by IIT Hyderabad, the Department of Posts and **National Remote Sensing Centre (NRSC), ISRO**, to enable precise and standardised digital addresses nationwide.

Championing the vision of the **Ministry of Communication**, the N-Gen transformation focuses on seamless digital integration and enhanced customer experience. Key features include **QR-based digital payments, complimentary Wi-Fi, smart service counters, 10% Speed Post discounts for students**, and thoughtfully curated recreational corners with India Post–themed games. Dedicated student galleries and striking murals designed by IIT Hyderabad's Design students add a creative dimension, making the post office a lively part of campus life.

While addressing the gathering **Dr. Veena Kumari Dermal, Chief Postmaster General, Telangana Circle, said:** *"India Post is reimagining post offices as vibrant, technology-enabled spaces that connect with the aspirations of today's youth. Our collaboration with IIT Hyderabad has demonstrated how academia and public service can come together to deliver meaningful innovation—DIGIPIN being a prime example of how digital addressing and geospatial intelligence can transform last-mile service delivery and make post offices future-ready."*

Speaking on the occasion, **Prof. B.S. Murty**, Director, IIT Hyderabad, highlighted the deeper significance of the campus post office. He noted that *"IIT Hyderabad post office was the birthplace of **DIGIPIN**, which represents a major leap toward a digitally empowered India by converting every location into a **simple, verifiable and interoperable digital code**. The evolution from DIGIPIN to a **Next Generation Post Office** reflects how open-source innovation, geospatial intelligence and public service can come together to create a **revolution in navigation and addressing**, with real impact on citizens."*

**Smt. N.R. Visalatchy**, Postmaster General, traced the journey of the N-Gen project and highlighted its student-centric benefits, while **Dr. Shiva Ji**, Head of the Department of Design at IIT Hyderabad, acknowledged the role of student designers in shaping the space. On-ground coordination was led by **Ms. Ananya Priya**, SSPOs, Secunderabad, and **Shri D. Srihari**, Superintendent of Posts, Sangareddy.

A key highlight of the relaunch was the **release of a Special Cover** depicting the evolution of postal services—from carrier pigeons to autonomous drones—symbolising the blend of tradition and future-ready innovation. The cover features iconic elements such as the **Charminar**, representing India Post's historical legacy, and the **IIT Tower**, reflecting cutting-edge academic and technological advancement. The event also included the **felicitation of IIT Hyderabad students** from the Department of Design team who contributed to the N-Gen transformation, and the **distribution of passbooks and policy documents** to campus customers.

Coinciding with **National Youth Day**, the N-Gen Post Office at IIT Hyderabad stands as a model of how public services can evolve to meet the aspirations of young citizens. With its blend of technology, creativity and convenience, India Post aims to replicate this campus-centric N-Gen model across the country, reinforcing its role as a future-ready public service institution.

**About IIT Hyderabad:**

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17 years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 664$^{th}$ and 270$^{th}$ in the QS World and Asian University Rankings 2026, respectively (among the top 10% of global institutions in citations per faculty). IITH secured 46 positions by 31 faculties in the Global Top 2% Scientists World list 2025 released by Stanford University (SU) in collaboration with Elsevier across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 340+ full-time Faculty, 360 non-teaching Staff and 5,700+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5260+ R&D Projects worth of Rs. 1650+ Cr (Rs. 335+ Cr funding in 2024-25, i.e. Rs. 1+ Cr per Faculty, one of the largest per capita funding among IITs), 12,890+ Publications, 2,48,580+ Citations, 154 h-index, 710+ Patents (249 Patents in 2025, making it 0.74 patents per faculty), and about 335+ Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** ***https://www.iith.ac.in/*** **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఐఐటీ హైదరాబాద్‌లో సాంకేతికంగా అభివృద్ధి చెందిన నెక్స్ట్-జనరేషన్ (N-Gen) పోస్ట్ ఆఫీస్‌ను ఆవిష్కరించిన భారత తపాలా శాఖ

**ముఖ్యాంశాలు**

- భారత తపాలా శాఖ తెలంగాణ సర్కిల్, ఐఐటీ హైదరాబాద్‌లో పూర్తిగా పునరుద్ధరించిన నెక్స్ట్-జనరేషన్ (N-Gen) సబ్ పోస్ట్ ఆఫీస్‌ను ప్రారంభించి, విద్యార్థి కేంద్రిత, సాంకేతికంగా ఆధునిక సేవా కేంద్రంగా మార్చింది.
- డిజిపిన్ (DIGIPIN) ఆధారిత డిజిటల్ అడ్రెస్సింగ్ మరియు స్మార్ట్ సేవల ద్వారా క్యాంపస్ పోస్ట్ ఆఫీస్‌ను భవిష్యత్‌కు సిద్ధమైన తపాలా నవీనతకు ఆదర్శంగా నిలిపింది.
- డిజిటల్ చెల్లింపులు, ఉచిత వై-ఫై, స్మార్ట్ కౌంటర్లు, ఐఐటీ విద్యార్థులు రూపకల్పన చేసిన సృజనాత్మక అంతర్గత అలంకరణలతో యువతకు అనుకూలమైన సౌకర్యాలు క్యాంపస్ తపాలా అనుభవాన్ని పునర్నిర్వచిస్తున్నాయి.

---

**హైదరాబాద్, జనవరి 12, 2026:** భారతదేశ యువతలో వేగంగా పెరుగుతున్న డిజిటల్ వినియోగ ధోరణులకు అనుగుణంగా తపాలా సేవలను ఆధునీకరించే దిశగా తెలంగాణ తపాలా సర్కిల్ సోమవారం ఐఐటీ హైదరాబాద్‌లో నెక్స్ట్ జనరేషన్ (N-Gen) సబ్ పోస్ట్ ఆఫీస్‌ను ఆవిష్కరించింది. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ పునఃప్రారంభం, జూలై 2021లో ప్రారంభమైన ఐఐటీ హైదరాబాద్ సబ్ పోస్ట్ ఆఫీస్‌ను సాంకేతికత ఆధారిత, యువతకు అనుకూలమైన సేవా కేంద్రంగా మార్చింది. ఇది వేగంగా డిజిటలైజ్ అవుతున్న సమాజంలో తపాలా కార్యాలయాలను సమకాలీనంగా ఉంచాలన్న భారత తపాలా దృష్టికి అనుగుణంగా ఉంది.

స్మార్ట్ క్యాంపస్ హబ్‌గా రూపుదిద్దుకున్న ఈ N-Gen పోస్ట్ ఆఫీస్‌లో డిజిటల్ వర్క్‌ఫ్లోలు, ఆధునిక అంతర్గత అలంకరణలు, విద్యార్థులకు అనుకూలమైన సౌకర్యాలు సమగ్రంగా సమ్మిళితమయ్యాయి. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పని దినాల్లో తపాలా, బ్యాంకింగ్, బీమా మరియు రిటైల్ సేవలు కొనసాగుతాయి. ఈ కార్యక్రమం భారత తపాలా శాఖ మరియు ఐఐటీ హైదరాబాద్ మధ్య కొనసాగుతున్న విజయవంతమైన సహకారానికి మరో ఉదాహరణగా నిలుస్తోంది. ముఖ్యంగా, ఐఐటీ హైదరాబాద్, తపాలా శాఖ మరియు ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRSC) కలిసి అభివృద్ధి చేసిన ఓపెన్-సోర్స్ జియోస్పేషియల్ డిజిటల్ అడ్రెస్సింగ్ వ్యవస్థ అయిన డిజిపిన్ (DIGIPIN) దేశవ్యాప్తంగా ఖచ్చితమైన, ప్రామాణిక డిజిటల్ చిరునామాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ దృష్టిని ముందుకు తీసుకెళ్లేలా, ఈ N-Gen మార్పు నిరవధిక డిజిటల్ సమీకరణ మరియు మెరుగైన వినియోగదారుల అనుభవంపై దృష్టి సారించింది. ప్రధాన విశేషాల్లో QR ఆధారిత డిజిటల్

చెల్లింపులు, ఉచిత వై-ఫై, స్మార్ట్ సేవా కౌంటర్లు, విద్యార్థులకు స్పీడ్ పోస్ట్‌పై 10 శాతం రాయితీ, అలాగే భారత తపాలా థీమ్‌తో కూడిన వినోదాత్మక గేమ్ కార్నర్లు ఉన్నాయి. ఐఐటీ హైదరాబాద్ డిజైన్ విద్యార్థులు రూపొందించిన ప్రత్యేక స్టూడెంట్ గ్యాలరీలు మరియు ఆకర్షణీయమైన కళాత్మక చిత్రాలు ఈ పోస్ట్ ఆఫీస్‌కు సృజనాత్మకతను జోడించి, క్యాంపస్ జీవితంలో చైతన్యవంతమైన భాగంగా మార్చాయి.

**ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డా. వీణా కుమారి డెర్మల్ మాట్లాడుతూ**, "భారత తపాలా శాఖ నేటి యువత ఆశయాలకు అనుగుణంగా పోస్ట్ ఆఫీస్‌లను సజీవమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రదేశాలుగా పునర్నిర్మిస్తోంది. ఐఐటీ హైదరాబాద్‌తో మా సహకారం విద్యావేత్తలు మరియు ప్రజాసేవ సంస్థలు కలిసి అర్థవంతమైన నవీనతను ఎలా అందించగలవో చూపిస్తోంది. డిజిపిన్ ఇందుకు ఉత్తమ ఉదాహరణ. ఇది డిజిటల్ అడ్రెస్సింగ్ మరియు జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చివరి మైలు సేవల పంపిణీని పూర్తిగా మార్చగలదు," అని అన్నారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ**, క్యాంపస్ పోస్ట్ ఆఫీస్ ప్రాధాన్యతను వివరిస్తూ, "డిజిపిన్ జన్మస్థలం ఐఐటీ హైదరాబాద్ పోస్ట్ ఆఫీస్. ప్రతి ప్రాంతాన్ని సులభంగా ధృవీకరించగల, పరస్పర అనుసంధానమైన డిజిటల్ కోడ్‌గా మార్చడం ద్వారా ఇది డిజిటల్‌గా శక్తివంతమైన భారతదేశం వైపు ఒక పెద్ద అడుగు. డిజిపిన్ నుంచి నెక్స్ట్ జనరేషన్ పోస్ట్ ఆఫీస్ వరకు జరిగిన ఈ ప్రయాణం, ఓపెన్-సోర్స్ ఇన్నోవేషన్, జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్ మరియు ప్రజాసేవ కలిసినప్పుడు పౌరుల జీవితాలపై నిజమైన ప్రభావం చూపే విప్లవాత్మక మార్పులు ఎలా సాధ్యమవుతాయో సూచిస్తోంది," అని తెలిపారు.

**పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీమతి ఎస్.ఆర్. విశాలక్ష్మి N-Gen ప్రాజెక్ట్ ప్రయాణాన్ని వివరిస్తూ**, విద్యార్థులకు లభించే ప్రయోజనాలను హైలైట్ చేశారు. ఐఐటీ హైదరాబాద్ డిజైన్ విభాగాధిపతి డా. శివాజీ, ఈ స్థలాన్ని రూపుదిద్దిన విద్యార్థి డిజైనర్ల పాత్రను ప్రశంసించారు. కార్యక్రమ నిర్వహణను సెక్షన్దరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ శ్రీమతి అనన్య ప్రియా మరియు సంగారెడ్డి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ శ్రీ డి. శ్రీహరి సమన్వయం చేశారు.

ఈ పునఃప్రారంభంలో ప్రధాన ఆకర్షణగా, పావురాల ద్వారా సమాచార రవాణా నుంచి స్వయంచాలక డ్రోన్ల వరకు తపాలా సేవల పరిణామాన్ని ప్రతిబింబించే ప్రత్యేక కవర్ విడుదల చేయబడింది. ఈ కవర్‌లో భారత తపాలా చారిత్రక వారసత్వానికి ప్రతీకగా చార్మినార్, ఆధునిక విద్యా-సాంకేతిక ప్రగతికి ప్రతీకగా ఐఐటీ టవర్ చిత్రీకరించబడ్డాయి. అలాగే, N-Gen రూపాంతరణకు సహకరించిన ఐఐటీ హైదరాబాద్ డిజైన్ విద్యార్థులను సత్కరించడం, క్యాంపస్ వినియోగదారులకు పాస్‌బుక్స్ మరియు పాలసీ డాక్యుమెంట్ల పంపిణీ కూడా జరిగింది.

జాతీయ యువజన దినోత్సవానికి అనుసంధానంగా ప్రారంభమైన ఐఐటీ హైదరాబాద్ N-Gen పోస్ట్ ఆఫీస్, యువత ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలు ఎలా రూపాంతరం చెందవచ్చో చూపించే ఉత్తమ ఉదాహరణగా

నిలుస్తోంది. సాంకేతికత, సృజనాత్మకత మరియు సౌలభ్యాల సమ్మేళనంతో, ఈ క్యాంపస్-కేంద్రిత N-Gen మోడల్‌ను దేశవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతో భారత తపాలా శాఖ ముందుకు సాగుతోంది.

**ఐఐటీ హైదరాబాద్ గురించి:**

2008లో స్థాపితమైన ఐఐటీ హైదరాబాద్, కేవలం 17 ఏళ్లలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌లలో విశిష్ట స్థాయిని సాధించింది. జాతీయ స్థాయి సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025)లో ఇంజినీరింగ్ విభాగంలో 7వ స్థానం (ఈ ఏడాది ఒక ఫస్ట్-జనరేషన్ ఐఐటీని అధిగమిస్తూ) మరియు ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానం పొందింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి టాప్-10 ఇంజినీరింగ్ సంస్థలలో స్థిరంగా కొనసాగుతోంది.
QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో ప్రపంచ స్థాయిలో 664వ స్థానం, ఆసియా ర్యాంకింగ్స్‌లో 270వ స్థానాన్ని (ప్రతి అధ్యాపకుడికి సైటేషన్ల పరంగా ప్రపంచంలోని టాప్ 10 శాతం సంస్థల్లో ఒకటిగా) పొందింది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మరియు ఎల్సివియర్ సంయుక్తంగా విడుదల చేసిన గ్లోబల్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితా 2025లో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 31 మంది అధ్యాపకులు 46 స్థానాలను సాధించారు.

340కు పైగా పూర్తి-కాల అధ్యాపకులు, 360 మంది నాన్-టీచింగ్ సిబ్బంది, 5,700కు పైగా విద్యార్థులతో (వీరిలో సుమారు 60 శాతం పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు) ఐఐటీ హైదరాబాద్ బలమైన పరిశోధన దృష్టిని కలిగి ఉంది. రూ. 1,650 కోట్లకు పైగా విలువైన 5,260కిపైగా ఆర్&డి ప్రాజెక్టులు, 12,890కిపైగా ప్రచురణలు, 2,48,580కిపైగా సైటేషన్లు, 154 h-ఇండెక్స్, 710కిపైగా పేటెంట్లు (2025లో 249 పేటెంట్లు – ప్రతి అధ్యాపకునికి సగటున 0.74 పేటెంట్లు), అలాగే సుమారు 335 స్టార్టప్‌లు (రూ. 1,500 కోట్ల ఆదాయంతో 1,100కు పైగా ఉద్యోగాలు సృష్టించాయి) ఐఐటీ హైదరాబాద్ విజయాలకు నిదర్శనం.
"మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు" అన్న నినాదంతో ఐఐటీ హైదరాబాద్ నిరంతరం శ్రేష్ఠత సాధనలో కొనసాగుతోంది.

---

ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, ట్విట్టర్, ఫేస్‌బుక్ మరియు యూట్యూబ్‌లో మమ్మల్ని అనుసరించండి. మరిన్ని వివరాలకు: https://www.iith.ac.in/

అన్ని ప్రెస్ విడుదలల కోసం: https://pr.iith.ac.in/press-release
సంప్రదింపు: 8331036099 | ఇమెయిల్: pro@iith.ac.in

---